PRGI Regd. No : APTEL/26/A0819



నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 47 | మంగళవారం 26, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## డైమండ్ హార్బర్‌లో
# బిజెపి అడుగు

**- గోదావరి పుష్కరాలకు 10కోట్ల మంది**

**- అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలి**

**- రాజమహేంద్రిలో అధికారులతో పవన్ సమీక్ష**



రాజమండ్రి, మే 25 : గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల-2027 ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై డిప్యూటీ సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడాది వ్యవధిలో రూ. 8,600 కోట్లతో చేపట్టాల్సిన పనులకు ఇంకా డీపీఆర్‌లు ఎందుకు సిద్ధం కాలేదని ప్రశ్నించారు. ఒకే సంవత్సరంలో 7 వేల పనులను ఎలా పూర్తి చేస్తారని

2 లో

## కాక్రోచ్ గ్రూప్‌లో
# అంతా పాకిస్తానీయులే

**- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలు - తిప్పి కొట్టిన అభిజీత్ దీప్కే**




న్యూఢిల్లీ, మే 25 : కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మధ్య సోషల్ మీడియా వార్ నడుస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజ్ ప్రారంభించిన ఐదు రోజుల్లోనే రెండు కోట్లకు పైగా ఫాలోవర్లు చేరారు. అయితే, సిజెపి ఫాలోవర్లను ఉద్దేశించి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిని పాకిస్తాన్, జార్జ్ సోరోస్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. దీనిపై అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. సిజెపి ఫాలోవర్లను పాకిస్తాన్ వారిగా చెప్పడాన్ని అభిజీత్ తీవ్రంగా ఖండించారు. తన ఖాతా హ్యాక్ కావడానికి ముందు ఫాలోవర్ల భౌగోళిక వివరాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. అందుకు సంబంధించిన స్క్రీన్ రికార్డింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఆ వివరాల ప్రకారం, 94 శాతానికి పైగా ఫాలోవర్లు భారతదేశానికి చెందినవారేనని అభిజీత్ తెలిపారు. భారత యువతను పాకిస్తానీయులుగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎందుకు ముద్ర వేస్తున్నారని అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ కేంద్ర మంత్రి రిజిజు మరో పోస్టు చేశారు. 'పాకిస్తాన్, జార్జ్ సోరోస్ వర్గాల నుంచి సోషల్ మీడియాలో ఫాలోవర్లను సంపాదించుకోవాలనుకునే వారిపై నాకు జాలి వేస్తోంది.

2 లో

## పొదుపు పార్టీకే...
# నేతలకు మాత్రం మోతే!

**- వర్చువల్ మహానాడు వల్ల తగ్గింది పెట్రోల్ ఖర్చు మాత్రమే!**
**- మండల నాయకులపై పెరిగిన ఆర్థిక భారం**



ఏపీ బ్యూరో (ప్రజాసీమ): తెలుగుదేశం పార్టీ వర్చువల్ మహానాడుపై ఇప్పుడు పార్టీ వర్గాల్లో కొత్త చర్చ నడుస్తోంది. “డిజిటల్ మహానాడు వల్ల భారీగా ఖర్చు తగ్గింది'' అనే ప్రచారం జరుగుతున్నప్పటికీ... కిందిస్థాయి నాయకులు మాత్రం “పార్టీకి పొదుపు అయ్యిందేమో కానీ మాకు మాత్రం ఖర్చులు మోగుతాయి” అంటూ ఆఫ్ ది రికార్డ్‌గా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. గతంలో మహానాడు అంటే ఒకే నగరంలో భారీ సభ నిర్వహించేవారు. నాయకులకు కార్యకర్తలను తరలించడం, దారి ఖర్చులు ఉండేవి. కానీ ఇప్పుడు వర్చువల్ విధానంలో ఆ జనాన్ని ఒకేచోటికి తీసుకెళ్లాల్సిన అవసరం లేకపోవడంతో పెట్రోల్, రవాణా వ్యయం తగ్గింది. అయితే ఇప్పుడు మండలస్థాయిలో మిగతా ఖర్చులన్నీ విడివిడిగా పెరిగిపోతున్నాయి. ప్రతి మండలంలో ఎల్ఈడీ స్క్రీన్‌లు, సౌండ్ సిస్టమ్‌లు, టెంట్లు, కుర్చీలు, జనరేటర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాల్సి వస్తోంది. అంతేకాదు కార్యకర్తలకు టీలు, టిఫిన్లు, భోజనాలు, స్థానిక రవాణా, నీటి సదుపాయాలు కూడా చూడాల్సి వస్తోంది.

“ఒకేచోట అయితే జనాన్ని తరలించే ఖర్చే ఉండేది. ఇప్పుడు అదే జనానికి అన్ని ఏర్పాట్లూ మేమే చేయాలి. ఒక్కో మండలానికి రెండు మూడు లక్షలు ఎక్కువ ఖర్చు వచ్చేలా ఉంది” అని కొందరు స్థానిక నాయకులు వ్యాఖ్యానిస్తున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇంకా ముఖ్యంగా ప్రతి మండలంలో “మన కార్యక్రమం గ్రాండ్‌గా కనిపించాలి” అనే పోటీ కూడా ఖర్చును పెంచుతోందని చెబుతున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు వైరల్ కావాలంటే పెద్ద స్క్రీన్‌లు, మంచి డెకరేషన్, భారీ హాజరు తప్పనిసరిగా మారిందని అంటున్నారు. దీంతో చిన్న స్థాయి కార్యక్రమాలు కూడా మినీ రాజకీయ సభలుగా మారిపోతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**రాష్ట్రమంతా పార్టీ యాక్టివ్**

పార్టీ కేంద్రానికి మాత్రం ఈ విధానం లాభదాయకంగా మారిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఒకే భారీ సభ నిర్వహణలో వచ్చే కోట్లు ఖర్చు తగ్గిపోవడంతో పాటు, కార్యకర్తలను ప్రాంతాల వారీగా యాక్టివ్‌గా ఉంచే అవకాశం కూడా లభిస్తోందని అంటున్నారు. అయితే అదే సమయంలో ఖర్చు భారం కిందిస్థాయి నాయకులపై పడుతుండటంతో వారిలో లోపల అసంతృప్తి పెరుగుతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. “వర్చువల్” అనే పేరు ఉన్నా... నేలమీద మాత్రం ప్రతి మండలంలో వేరువేరు మహానాడ్లే జరుగుతున్నాయని, ఖర్చు తగ్గలేదని, కేవలం రూపం మాత్రమే మారిందనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

**టీడీపీ నాయకులు ఖర్చుకు భయపడ్డమా!**

స్వతహాగా టీడీపీ నాయకులు ఖర్చుకు వెనకాడరనే విషయాన్ని అన్ని వర్గాలవారూ ఏకీభవిస్తారు. కానీ ఈ దఫా ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందంటే వాళ్ల ప్రభుత్వం కావడం లేదు. పార్టీ అధిష్టానం ఎంత మొత్తుకుంటున్నా అధికారులు స్థానిక నాయకులను లెక్క చేయడం లేదు. చాలాచోట్ల ప్రతిపక్షం వాళ్లు చక్రం తిప్పుతుంటే కొన్నిచోట్ల కూటమి నేతలే అడ్డుపడుతున్నారు. తమకు విలువ లేకుండా పోయిందనే అసంతృప్తికి తోడు ఆదాయమార్గాలు మూసుకుపోవడం వల్లే ఇప్పుడు టీడీపీ నాయకులు సైతం ఖర్చుకు భయపడే పరిస్థితి వచ్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితి పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్తే ప్రతి మండలానికీ నిధులు పంపే ఏర్పాట్లు చేసినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదంటున్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# పదోన్నతిపై బదిలైన ఎస్బిఐ మేనేజర్ కు ఘన సన్మానం

## - గౌడ సంఘం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:స్థానిక ఎస్బిఐ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న శంకర్ పదోన్నతిపై బదిలీ అయిన సందర్భంగా ఉమ్మడి జిల్లాల గౌడ(ఈడిగ)సంఘం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్, ఇతరులు నేతి విశ్వనాథ్, రమకాంత్ తదిత రులు కలిసి ఘనంగా సన్మానించారు. సోమవారం మేనేజర్ శంకర్ ని కలిసి విడ్కోలు పలికారు. గత రెండేళ్లుగా ప్రజలకు, ఖాతాదారులకు అందుబాటు లో ఉంటూ విశేష సేవలు అందించారని, బదిలైన ప్రాంతంలో కూడా ఇవే సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఎస్బిఐ మేనేజర్ శంకర్ పదోన్నతిపై కర్నూలు కు బదిలీ అయ్యారు.

# శ్రీ నిత్య పూజ్యేశ్వరుని హుండీ లెక్కింపు

## -ఈవో కొండారెడ్డి



సిద్ధవటం( ప్రజా సీమ) :లంకమల అభయారణ్యంలో వెలిసిన శ్రీ నిత్య పూజ కోనలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు ఈ సందర్భంగా ఆలయ ఈవో కొండారెడ్డి మాట్లాడుతూ నిత్య పూజ్యేశ్వరుని కోనలో భక్తులు స్వామివారికి సమర్పించిన హుండీ లెక్కింపు చేపట్టగా మార్చి 30 నుండి, మే నెల 24 వరకు 1,64,264 రూ ఆదాయం వచ్చిందని తెలిపారు ఆలయ అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని వన్యప్రాణులను దృష్టిలో పెట్టుకొని భక్తులు ప్లాస్టిక్ వంటి పదార్థాలు స్వామివారి కొండకు తీసుకొని రావద్దని భక్తులకు సూచించారు వచ్చే కార్తీక మాసానికి ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ ప్రొద్దుటూరు దేవాలయ ఎండోమెంట్ ఈవో శ్రీధర్ ఈవో కొండారెడ్డి ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ ఆలయ సిబ్బంది చంద్ర, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంపూర్ణ విజ్ఞానానికి గ్రంథాలయాలు దోహదం

## - గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ వెల్లడి



మదనపల్లె (ప్రజా సీమ) : గ్రంథాలయాలు జ్ఞానసముపార్జనకు నిలయాలని కురబలకోట గ్రంథాల య అధికారి చంద్రశేఖర్ పేర్కొ న్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి ఆదేశాల మేరకు శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం ఇంగ్లీష్ గ్రామర్,ఎన్విరాన్మెంట్ సైన్స్,కథలు,క్రాప్ కటింగ్ వంటే అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రంధాల అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విజ్ఞాన శిబిరం ఎంతో సరదాగా సాగుతోందన్నారు.

ప్రతిరోజు విద్యార్థులకు ఏదో ఒక అంశంపై జిల్లా అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా గ్రంథాలయ పఠనాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. జూన్ 6వ తేదీ వరకు ఈ వేసవి విజ్ఞాన శిబిరం జరుగుతుందని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.నాగమణి,నవ్య శ్రీ,గ్రంథాల సిబ్బంది పద్మావతమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# డైమండ్ హార్బర్‌లో బిజెపి అడుగు

నిలదీశారు. ముఖ్యంగా పుష్కరాల నిర్వహణలో టూరిజం శాఖ నుంచి సరైన సన్నద్ధత ఎందుకు కనిపించడం లేదని మందలించారు. ఇష్టానుసారంగా ఖర్చు పెడదామని అనుకుంటే కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వదని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పనులు చేయాలని దిశానిర్దేశర చేశారు. హడావిడిగా పాచిపోయిన సిమెంట్‌తో పనులు చేస్తే అవి కూలిపోతాయని హెచ్చరించారు. గత పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాట వంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. గోదావరి పుష్కరాలు అంటే కేవలం రాజమండ్రికే పరిమితం కాదని, 6 జిల్లాల్లోని 274 పంచాయతీల్లో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సమాన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల సన్నద్ధతపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చిస్తామని వెల్లడించారు.కేంద్ర నిధుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లే సమయంలో అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. గోదావరి నదిలో భక్తులు మురికినీళ్లలో స్నానం చేయడం సరికాదని పేర్కొన్నారు. గోదావరి కాలుష్య నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గోదావరి పుష్కరాలను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలు సమన్వయంతోకలిసి పనిచేయాలనిపవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. అలాగే, తూర్పు గోదావరి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో గోదావరి నది కాలుష్యానికి కారణాలపై ఆరా తీశారు. క్లీన్ కృష్ణా, గోదావరి మిషన్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమ వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నదుల్లో కలవకూడదని హుకుం జారీ చేశారు.

# కాక్రోచ్ గ్రూప్‌లో అంతా పాకిస్తానీయులే

భారతదేశంలో తగినంత జనాభా, 'అత్యంత చురుకైన యువత ఉన్నారు. వారు నిజమైన, విలువైన అనుచరులుగా ఉండగలరు. గుర్తింపు కోసం దేశ వ్యతిరేక శక్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కాగా, ప్రస్తుతం భారత్‌లో కాక్రోచ్ జనతా పార్టీకి సంబంధించిన అన్ని సోషల్ మీడియా ఖాతాలు నిలిపేశారు.

# వైసీపీలో సమర్థవంతమైన యువనేత హర్షవర్ధన్ రెడ్డి

## - ఆ పార్టీ మహిళా నేత నక్కా రమాదేవి ప్రశంసలు





మదనపల్లె (ప్రజా సీమ) : వైయస్సార్సీపీలో మదనపల్లి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి చురుకైన పాత్ర పోషిస్తున్నారని వైకాపా తంబళ్లపల్లె నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు నక్కా రమాదేవి ప్రశంసించారు.సోమవారం మదనపల్లి పట్టణంలో జరిగిన హర్షవర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు ఆమె హాజరై యువనేతను శాలువా,పూలమాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా హర్షవర్ధన్ రెడ్డి పనిచేస్తున్నారని,కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా కల్పిస్తున్నారని కొనియాడారు.అదేవిధంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిల అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఇకపోతే మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అమ్మమద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి సూచనలతో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.చిన్న వయసులోనే రాజకీయంగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న హర్షవర్ధన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు శారదా రెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంచిన ఎరువులు,ఇంధన ధరలను వెంటనే తగ్గించాలి

## - కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకు వినతి





మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు,రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మదనపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.ఏపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ,కిసాన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కో-ఆర్డినేటర్ నీలం రమేష్ సూచనల మేరకు సింగం రామకృష్ణారెడ్డి కిసాన్ కాంగ్రెస్ పార్టీ తరఫున రైతుల సంక్షేమం,అభివృద్ధి కోసం ఎనలేని పోరాటం చేస్తున్నారు.సోమవారం మదనపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు పెంచిన యూరియా (కాంప్లెక్స్),పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్,నిత్యావసర ధరలను తగ్గించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ముందుగా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకు పెంచిన యూరియా, పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.అనంతరం సింగం రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజలు,రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయానికి అత్యంత అవసరమైన కాంప్లెక్స్,వాహన వినియోగదారులకు పెట్రోల్,డీజిల్,కుటుంబ పోషణకు వంట గ్యాస్ ధరలను పెంచడం వల్ల అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వాపోయారు.ఈ ధరల పెంపుతో సామాన్యులతోపాటు ప్రతి ఒక్కరికి భారం అవుతున్నట్లు ఆగ్రహం చెందారు.ఎన్నికల అప్పుడు ఇదే బిజెపి ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టే విధంగా లేనిపోని హామీలు ఇస్తుందని,ఎన్నికల తర్వాత గెలిచిన వెంటనే ధరలను పెంచడం ఆనవాయితీగా మారుతున్నట్లు విమర్శించారు.దేశ ప్రజలు కూడా బిజెపి చేస్తున్న కుట్రలను గుర్తుంచుకోవాలని సూచించారు.ఇక కొద్ది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందని,ఇలాంటి సమయంలో వ్యవసాయానికి సంబంధించి రైతులకు అవసరమైన ఎరువుల ధరలను పెంచడం దారుణమని పేర్కొన్నారు.పెంచిన ప్రతి ధరలను తగ్గించాలని,లేనిపక్షం లో కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.భారతదేశ ప్రజలు,రైతులు,మహిళలు, యువకులు,విద్యార్థులు కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ముందుకు రావాలన్నారు.భారతదేశ ప్రధానిగా రాహుల్ గాంధీ అయితే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని సింగం రామకృష్ణారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దారా పారేసి,సిపిఐ నాయకులు మురళి,మాధవ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో టీడీపీ పరిశీలకులు మోహన్ రెడ్డి సుడిగాలి పర్యటన

## -టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి





సిద్ధవటం(ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం జయప్రదం చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు శనివారం మోహన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27 28వ తేదీ మహానాడు కార్యక్రమం ఎంతో వైభవహితంగా జరిగే విధంగా నియోజవర్గంలోని 5 మండలాల క్లస్టర్లను కలసి జరగబోవు మహానాడు ఏర్పాట్లు ఘనంగా చేయాలని ప్రతి ఒక్క బూతు నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి మండలంలోని క్లస్టర్ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమంలో ఏర్పాటు చేయాలని మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ కమిటీ బూత్ కమిటీ మండల కమిటీ అనుబంధ సంస్థల కమిటీలు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని త్వరలో జరగబోవు మహానాడు కార్యక్రమం జయప్రదం చేయాలని నియోజకవర్గంలోని 5 మంది క్లస్టర్ నాయకులతో కార్యకర్తలతో మాట్లాడడం జరిగిందని మోహన్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్య తోనే బంగారు భవిష్యత్తు

## -విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు పంపిణీ

## -స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు



సిద్ధవటం ( ప్రజా సీమ) :కడప జిల్లా నూర్ భాషా / దూదేకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కడప సిటీ ఎర్రముక్కపల్లె లోని బాలవికాస్ హై స్కూల్ నందు నూర్ భాషా / దూదేకుల విద్యార్థిని విద్యార్థుల పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ ప్రశంస పత్రం మెమొంటో లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ నూర్ భాషా / దూదేకుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని పిల్లలు ఇష్టంతో చదివితే వాళ్ల భవిష్యత్తు ఉన్నత స్థానాలకు వెళుతుందని వారి తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా విజయం సాధించిన పిల్లల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో దూదేకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి గగుటూరు నజీర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు షకీలా భాను మరియు జిల్లా కమిటీ సభ్యులు నూర్ భాషా దూదేకుల కులస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మైదుకూరు దళితులకు ఇళ్ల పట్టాలిచ్చి ఆదుకోవాలి

## -ఎస్సీ సంక్షేమ సంఘం డిమాండ్



కడప (ప్రజా సీమ) : వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు పుర పాలక సంఘం పరిధిలోని సాయినాథపురం 'కొత్త కొట్టాలు' లో గత నాలుగు దశాబ్దాలుగా నివాసముంటున్న నిరుపేద దళిత కుటుంబాలకు తక్షణమే ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, వారిపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విలియమ్ కలమలమిట్ట డిమాండ్ చేశారు. సోమవారం కడపలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (జేసీ) శ్రీమతి నిధి మీనన్ ని కలిసి కొత్త కొట్టాలు గ్రామస్తుల సమస్యలపై ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విలియమ్ కలమలమిట్ట మాట్లాడుతూ సర్వే నంబర్ 108 లో అన్ని వర్గాల వారికి ప్రభుత్వ ఇంటి స్థలాలను మంజూరు చేసిన అధికారులు, కేవలం దళితులు అనే వివక్షతో ఈ 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న ఎస్సీ కుటుంబాలకు స్థలాలు ఇవ్వకపోవడం నిజంగా బాధాకరమన్నారు. 2024 వ సంవత్సరంలో మార్చి నెలలో కొందరు దుండగులు వీరి ఇళ్లకు నిప్పు పెట్టి సర్వస్వాన్ని బూడిద చేయగా, ఆ ఘోర కలియుగం నుండి తేరుకుని బాధితులు ఇళ్లను పునర్నిర్మించుకుంటున్న తరుణంలో కొందరు స్థానిక నాయకులు, స్వార్థపరులైన అధికారులు చేతులు కలిపి దళితులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పేదలు కట్టుకుంటున్న బేస్ మెంట్లు, గోడలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా ఆ స్థలాన్నే నమ్ముకుని బతుకుతున్న ఈ నిరుపేదలకు మానవతా దృక్పథంతో రక్షణ కల్పించాలని, వారు నివసిస్తున్న చోటనే పూర్తి నివాస హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని జేసీ ని సాదరంగా అక్కడి ప్రజల సమస్యలను వివరించారు.

# ఆత్మకూరు టిడిపి పరిశీలకుడుగా మోహన్ రెడ్డి నియామకం

## -టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి



సిద్ధవటం (ప్రజా సీమ) :నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది రాజంపేట నియోజకవర్గంలోని సిద్ధవటం మండలం జ్యోతి గ్రామానికి చెందిన శనివారపు మోహన్ రెడ్డి ఇటీవల టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన విషయం అందరికీ తెలిసినదే అదేవిధంగా నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజవర్గానికి టిడిపి పరిశీలకులుగా ఆయన ఎన్నికయ్యారు ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడమే ఈరోజు నన్ను నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులుగా నియమించిన టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నారా లోకేష్ కు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావుకు కృతజ్ఞతలు తెలిపారు తనకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రాబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో అలాగే 2029 ఎన్నికలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు

# విశ్రాంత ట్రెజరీ ఆఫీసర్ మోడెం రెడ్డెప్ప సేవలు అమూల్యం

## - విధి నిర్వహణలో ఆయన అంకితభావం స్ఫూర్తిదాయకం

## - సేవా బంధు బిరుదును ప్రదానం చేసిన తొగటవీర క్షత్రియులు



మదనపల్లె (ప్రజా సీమ) : కటిక పేదరికంలో పుట్టి,కష్టనష్టాలను అధిగమించి,చిన్నాచితకా ఉద్యోగాలు చేస్తూ,పట్టుదలతో నైట్ కాలేజీలో చదివి,డిగ్రీ పాసై,తనలాంటి పేదవాళ్ళు మరియు బంధుజనాల బాగు కోసం జీవితాంతం పాటుపడ్డ గొప్ప వ్యక్తి మోడెం రెడ్డెప్ప అన్ని కొలువురు ప్రముఖులు పేర్కొన్నారు.తొగటవీర క్షత్రియుల ఆధ్వర్యంలో నీరుగట్టువారిపల్లెలోని గంగోత్రి ఫంక్షన్ హాల్ నందు మోడెం రెడ్డెప్ప దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీలో మిషన్లకు ఆయిల్ నింపే పనినుంచి మొదలు పెట్టి,ఇంగ్లీషు వార్తాపత్రికల్లో పనిచేయడం,హోమ్ గార్డుగా,ట్రెజరీలో గుమాస్తాగా,సబ్ ట్రెజరీ ఆఫీసరుగా ఎక్కువ కాలం సేవలందించి,అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసరుగా రిటైర్ అయ్యారు మోడెం రెడ్డెప్ప.ఆయన తన జీవితకాలమంతా ఏ ప్రతిఫలాన్ని ఆశించకుండా,ఏ స్వార్థ చింతన లేకుండా,తాను సంపాదించిన మొత్తాన్ని పరిచయస్తులు,పేదలు,బంధువుల అభ్యున్నతికి,వారి ఆకలి,అవసరాలు తీర్చడానికే వినియోగించారన్నారు. తనకు తెలిసిన ఆఫీసర్లు,అధికారుల ఆదరణతో,వందలాది పేదవారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించగలిగారు.1984లో ఏ ట్రైనింగ్ లేకపోయినా,ఇంటర్మీడియట్ పాసైన వారికి స్పెషల్ టీచర్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరినప్పుడు,తనకు తెలిసిన వాళ్లందరినీ రాత్రికి రాత్రి పిలిపించి,పరీక్షలు రాయించి,అనేక మందికి టీచర్ పోస్టులు ఇప్పించి,వారి జీవితాల్లో వెలుగులు నింపిన సేవా తత్పరులు అని కొనియాడారు.అతిథి దేవో భవ అన్న ఆర్యోక్తిని వంటపట్టించుకున్న వారి ఇల్లాలు మోడెం ఎల్లమ్మ,వంట ఇంటిని తన జీవిత కర్మాగారం చేసుకున్నారు.అర్ధరాత్రి, అపరాత్రి అని కాకుండా,ఏ వేళ వచ్చినా విసుగు లేదా విరామం లేకుండా వండి పెట్టిన పుణ్య గృహిణి అన్నపూర్ణ ఎల్లమ్మ అని ప్రశంసించారు.ప్రభుత్వ జివోలను ఆకళింపు చేసుకోవడంలో వాటిని జ్ఞాపకం ఉంచుకోవడంలో,ఆచరణలోకి తేవడంలో మోడెం రెడ్డెప్ప సిద్ధహస్తులు.ఆ మేధస్సుతోనే వారు ప్రభుత్వ ఉద్యోగులకు అమూల్యమైన రిసోర్స్ పర్సన్ కాగలిగారు.ఎనభై ఆరేళ్ల వయసులోనూ రిటైర్ అయిన వారికి పెన్షన్ పేపర్లు డాక్యుమెంట్లు రాస్తూ,సహాయపడుతున్నారు.ఆ పుణ్యమూర్తుల సేవలకు గుర్తింపుగా గతంలో వారి ఆశ్రయం పొందిన వారు మరియు అభిమానులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొగటవీర క్షత్రియ సంఘం పెద్దలంతా కలిసి,రెడ్డెప్ప దంపతులను ఘనంగా సన్మానించారు.అంతేకాకుండా మోడెం రెడ్డెప్పని సేవా బంధు అవార్డుతో మోడెం ఎల్లమ్మని ఆతిథ్య అన్నపూర్ణ అవార్డుతో, సత్కరించారు.తొగట వీర క్షత్రియ సంఘం మదనపల్లి గౌరవాధ్యక్షులు మోడెం వెంకటరమణ ఈ సన్మాన సభకు అధ్యక్షత వహించారు.తొగట వీర క్షత్రియ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మోడెం వీరాంజనేయ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి కృష్ణమూర్తి,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు భోజనపు వెంకటనారాయణ,కార్యదర్శి గుండ్లపల్లి వెంకటేష్,ఇతర జిల్లాల సంఘ కార్యవర్గం,అభిమానులు హాజరయ్యారు.డాక్టర్ ముద్దిశెట్టి వేణుగోపాల్ సన్మాన కమిటీ కన్వీనర్,పర్యవేక్షకులుగా వ్యవహరించారు.ఈ సన్మాన మహోత్సవానికి క్రియాశీల కార్యకర్తలుగా పురం వెంకటరమణ (యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి),మోడెం చెంగల్రాయులు (హెడ్మాస్టర్ రిటైర్డ్),పురం నారాయణ (జైళ్ల శాఖ రిటైర్డ్),శిబ్బాల నాగరాజ (కెనరా బ్యాంక్ రిటైర్డ్),సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మీ,సుంకారపు శ్రీనివాసులు (టీచర్),బి.మోహన్ (హెడ్మాస్టర్ రిటైర్డ్),లక్ష్మీపతి (డిఇ పంచాయతీరాజ్ రిటైర్డ్), డాక్టర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి

## - పీస్ కమిటీ సమావేశంలో డిఎస్పీ పావని సూచనలు

## - హాజరైన టిడిపి మైనార్టీ నాయకులు,ముస్లిం పెద్దలు





మదనపల్లె (ప్రజా సీమ) : పవిత్ర బక్రీద్ పండుగ నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మదనపల్లి డిఎస్పీ పావని సూచించారు.సోమవారం తన కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.హిందూ,ముస్లిం సోదరులు పరస్పర ఐకమత్యం,సౌభ్రాతృత్వం మరియు సమన్వయంతో పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,ప్రభుత్వ సర్ ఖాజీ జామియా మసీద్ జలాలుద్దీన్,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా),రూటా రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ మహమ్మద్ ఖాన్,పట్టణ సీఐలు మొహమ్మద్ రఫీ,రాజారెడ్డి,తాలూకా సిఐ కళా వెంకటరమణ,పలువురు ఎస్.ఐలు మత గురువులు,మత పెద్దలు,మసీదు కమిటీ సభ్యులు మరియు మదనపల్లి నియోజకవర్గానికి చెందిన హిందూ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి సమాజంలో శాంతి,సామరస్యాలను కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.మతసామరస్యానికి మదనపల్లి ప్రసిద్ధిగాంచిందని,ఇదే స్ఫూర్తిగా కొనసాగించాలని సూచించారు.

# ఆలయ నిర్మాణానికి నిధులు ఇప్పించండి

## - టిటిడి సభ్యునికి వినతిపత్రం



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:పాపాగ్ని నది ఒడ్డున వెలసిన అనంత పద్మనాభ స్వామి ఆలయ పునః నిర్మాణానికి నిధులు ఇప్పించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. సోమవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డితో కలిసి టిటిడి పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డికీ వినతిపత్రం అందజేశారు. ఎద్దుల కొండపై దాదాపు 200 ఏళ్ల క్రితం వెలసిన అనంత పద్మనాభ స్వామి ఆలయం భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా వెలువెందిన ఆలయం శిథిలావస్థకు చేరడంతో కొంతమంది భక్తులు సొంత నిధులతో ఆలయాన్ని నిర్వహించే వారన్నారు. ఏడు కొండల్లో ఒకటిగా ఉన్న వృషభాద్రి కొండపై ఉన్న ఆలయానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేయాలని కోరారు. దీంతో టిటిడి సభ్యుడు స్పందించి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, ప్రసాద్, చంద్రశేఖర్, కంతూరి కుమార్, లింగారెడ్డి, శంకర్ రెడ్డి, రామాంజీ తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక


# విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి

## - ఎంఇఓ వెంకట్రామిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు పెంచే విధానాలు తదితర వాటిపై ప్రభుత్వం కృషి చేస్తోందని వేంపల్లె మండల విద్యాశాఖ అధికారి వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారంస్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బడి పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. విధ్యార్థుల హాజరు, విద్యా పురోగతి, విద్యా నైపుణ్యాలతో పాటు మౌలిక వసతులు, తాగునీరు, విద్యార్థుల నమోదు పెంచడం తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల విద్యాభివృద్ధికి సమిష్టి కృషి అవసరమన్నారు. ఎంఇఓ-2 స్టాలిన్ఐజాక్, ఏపిఎం వెంకటేశ్వర రావు, అంగన్వాడీ సూపర్వైజర్ డా.స్వర్ణలత, హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆత్మహత్యలు బాధకరం

## - ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి
## - డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:రైతులు బాలకృష్ణ, వెంకట్రామిరెడ్డి ల ఆత్మహత్యలు చాలా బాధాకరమని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. పులివెందుల మండలం ఎర్రబెల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు బాలకృష్ణ మూర్తి(42) అరటిపంట వేసి నష్టపోయి అప్పుల బాధతో గడ్డి మందు తాగి తన పొలంలోనే ఆత్మహత్య చేసుకున్నారని, అలాగే మైలవరం మండలం తొర్రివేముల గ్రామానికి చెందిన రైతు అవుల వెంకట్రామిరెడ్డి(52)అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయంపై తులసిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలతో నైనా చంద్రబాబు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని, పంట పండించడం ఓ ఎత్తు, మార్కెటింగ్ చేసుకోవడం మరో ఎత్తు అన్నట్లు వ్యవసాయం తయారైందన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదని, గిట్టుబాటు ధర కల్పించడం లేదని విమర్శించారు. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం వ్యవసాయ రంగాల్లో ప్రత్యేక దృష్టి సారించి గిట్టుబాటు అయ్యే విధంగా చూడాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ గౌడ్, విజయ్ భాస్కర్, అమర్, ఉత్తన్న రవీంద్రారెడ్డి, బండారు వెంకటేషు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత

## - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం



మదనపల్లె (ప్రజా సీమ) : ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో స్పష్టంగా తెలుసుకొని,వాటిని చట్టపరిధిలో విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.జిల్లాలోని నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యలను విన్నారు.అనంతరం సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,ఆయా సమస్యలపై తక్షణమే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సబ్ డివిజన్,సర్కిల్,పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఎస్పీ ఈ సందర్భంగా పోలీసు అధికారులను ఆదేశించారు. స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని,వారి సమస్యలను పూర్తిగా వినిచట్ట పరిధిలో సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. ముఖ్యంగా వికలాంగులు,వృద్ధులు,మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ,సమగ్ర విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దూర ప్రాంతాల నుండి వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేకంగా సహాయక సహకారాలు అందించి,వారు ప్రశాంతమైన వాతావరణంలో తమ సమస్యలను వివరించుకునేలా చొరవ చూపారు.సమస్య తీవ్రత ఎలాంటిదైనా సరే,చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల ఖచ్చితమైన పరిష్కారం అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.బాధితులు తమ సమస్యల పట్ల ఎలాంటి అధైర్యానికి లోనుకాకుండా,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు సమర్పించి న్యాయం పొందవచ్చని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఈ సందర్భంగా ప్రజలకు భరోసా కల్పించారు.

# అంగరంగ వైభవంగా గోపిదిన్నె గండి గంగమ్మ జాతర

## - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి





కురబలకోట (ప్రజా సీమ) : తంబళ్లపల్లె నియోజకవర్గం,గోపిదిన్నె గండి గంగమ్మ జాతర ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది.వైఎస్ఆర్సీపీ నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలోని పలు పల్లెల్లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి పర్యటించారు.ఇందులో భాగంగా వైఎస్సార్సీపీ యువ నాయకులు సాయి మల్లి కన్ స్ట్రక్షన్ అధినేత నల్లగుండ్ల మల్లికార్జునరెడ్డి నివాసానికి ఎమ్మెల్యే వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు.ముందుగా ఎమ్మెల్యేని మల్లికార్జునరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా గండి గంగమ్మ ప్రసిద్ధి గడించారని,ఈ జాతరను ప్రజలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు.అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రతి ఇంట సిరిసంపదలు తులతూగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రోజా సెల్వమణి అన్న రాంప్రసాద్ రెడ్డి, ఆళ్ళగడ్డ ఇరగల రాంపుల్లారెడ్డి తమ్ముడు ఇరగల ప్రతాప్ రెడ్డి, ఆళ్లగడ్డ శ్రీనివాసులు రెడ్డి,కురబలకోట మాజీ జడ్పీటీసీ హరినాథ్ రెడ్డి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి మాజీ అంగళ్ళు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్ రెడ్డి,ముద్ర దామోదర్ రెడ్డి, ఎర్రవారిపాళ్యం జడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి,పీలేరు వైస్సార్సీపీ నాయకులు జగన్ రెడ్డి, పెద్దమండ్యం రెడ్డి శేఖర్ రెడ్డి,గుర్రం రమేష్ వలసపల్లెరవిచంద్రరెడ్డి కృష్ణారెడ్డి విద్యా సంస్థలు అధినేత కృష్ణా రెడ్డి వైస్సార్సీపీ మహిళ నాయకురాలు హేమమల్లికార్జున రెడ్డి,డిష్ కుమారి,నక్క రమాదేవి,తుమ్మనగుంట మాజీ సర్పంచ్ రుక్మిణి అమరనాథ్ రెడ్డి,జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి,వైకాపా స్టేట్ యూత్ జాయింట్ సెక్రెటరీ కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ శివారెడ్డి,మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్ వర్శిటీ అధ్యాపకులకి ఇంటరాక్టివ్ లెక్చర్ కార్యక్రమం

## - హాజరైన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధులు






కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని అధ్యాపకుల కోసం ఇన్నో ట్రైబ్ ప్రారంభం అనే అంశంపై సోమవారం ప్రత్యేక అవగాహన మరియు ఇంటరాక్టివ్ లెక్చర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మిట్స్ ఇండస్ట్రీ రిలేషన్స్ సెల్,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం మరియు ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సంస్థ నుండి విజయవంత్ మాథూర్ - చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,సిల్వియా పి - ప్రోగ్రామ్ అసోసియేట్,పి.వినోద్ కుమార్ - ప్రోగ్రామ్ అసోసియేట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయవంత్ మాథూర్ మాట్లాడుతూ యువతలో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమని,విద్యాసంస్థల్లో ఇన్నోవేషన్ మరియు ఎంట్రప్రెన్యూర్షిప్ సంస్కృతిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.ఇన్నో ట్రైబ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు లభించే అవకాశాలు,స్టార్టప్లకు అందించే మద్దతు పథకాలు,ఇంక్యూబేషన్ కేంద్రాల సహకారం వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.అలాగే విద్యాసంస్థలు మరియు ఇన్నోవేషన్ హబ్ల మధ్య పరస్పర సహకారం ద్వారా ఆంధ్రప్రదేశ్లో స్టార్టప్ మరియు ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ను మరింత అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిట్స్ ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ చేపడుతున్న ఇన్నోవేషన్,స్టార్టప్,ఎంట్రప్రెన్యూర్షిప్ మరియు ఇంక్యూబేషన్ కార్యక్రమాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,అసిస్టెంట్ డైరెక్టర్ - ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎం.బాలాజీ,కో-ఆర్డినేటర్ డాక్టర్ అనంతరామన్,వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# జలధార--జలహారతి పనులను పరిశీలించిన డ్వామా పీడీ మద్దిలేటి

## వర్షాకాలంలో నీటి నిల్వలు పెరిగేలా నాణ్యమైన పనులు చేపట్టాలని అధికారులకు సూచన



పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: తిరుపతి జిల్లా పుల్లంపేటమండల పరిధిలోనిఅప్పయ్యరాజుపేట గ్రామపంచాయతీలోచేపడుతున్న జలధార--జలహారతి పనులను డ్వామా పీడీ మద్దిలేటి ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జలధార--జలహారతి పనులలో భాగంగా కాలువల పూడికతీత, ముళ్లపొదలు, చెట్ల తొలగింపు, అనుసంధానమైన కాలువల శుభ్రత వంటి పనులను పరిశీలించారు. ఈ పనుల ద్వారా కుంటలు, చెరువుల్లో నీరు పుష్కలంగా చేరి నిల్వ ఉండటంతో వర్షాకాలంలో భూగర్భ జలాలు పెరిగి రైతులకు అనేక విధాలుగా మేలు జరుగుతుందని తెలిపారు.అలాగే ఆనకట్టలు, కుంటలను బలపరచడం ద్వారా మరింత నీటిని నిల్వ చేయవచ్చని పేర్కొంటూ, పనులు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, రానున్న వర్షాకాలంలో నీటి నిల్వలు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీవో శ్రీనివాసులుతో పాటు సంబంధిత సిబ్బందికి సూచించారు.ఉపాధి హామీ కార్మికులతో ముఖాముఖిగా మాట్లాడిన పీడీ, జరుగుతున్న పనులపై వారి అభిప్రాయాలు, సందేహాలు తెలుసుకుని తగిన సూచనలు చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళల్లోనే పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేసుకుని వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ఫేస్ అటెండెన్స్ నమోదు ప్రక్రియను ఉదయం తప్పనిసరిగా అమలు చేయడంతో పాటు, పని ముగిసిన తర్వాత కూడా హాజరు నమోదు చేయాలని స్పష్టం చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేయడంలో ప్రజలు అధికారులకు, సిబ్బందికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోజే ఈ రమేష్, టీ ఏ శ్రీనివాసులు, సంబంధిత సిబ్బంది మరియు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

నేటిపత్రిక PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# హర్షవర్ధన్ రెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

## - కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి సూచనలు



మదనపల్లె (ప్రజా సీమ) : అటు రాజకీయాలు, ఇటు సేవా కార్యక్రమాలలో వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి యువతకి ఆదర్శంగా నిలుస్తున్నారని కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరిగిన హర్షవర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు పసుపులేటి చలపతి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి యువ నేతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ అతి చిన్న వయసులో నే రాజకీయం గా తనకంటూ హర్ష వర్ధన్ రెడ్డి ఒక ఇమేజ్ సంపాదించు కున్నారని, ప్రజా సమస్యలపై ఎప్పటి కప్పుడు స్పంది స్తూ అసలు సిసలైన రాజకీయనేతగా గుర్తింపు తెచ్చుకు న్నారని కొని యాడారు. ఏ రంగంలోనైనా యువత పట్టుదలతో ముందుకు సాగితే అనుకున్నది సాధించ వచ్చునని, ఇందుకు హర్షవర్ధన్ రెడ్డే నిదర్శనమ న్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే హర్షవర్ధన్ రెడ్డి ఇలాం టి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. వైసిపి నేతలు దండాల రవిచంద్రా రెడ్డి, నూర్ అజామ్, అశోక్ రాయల్, బీవైఎస్ అధ్యక్షులు పునీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - తరలివచ్చిన వైసీపీ నాయకులుఅభిమానులు





మదనపల్లె (ప్రజా సీమ) : వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని వైసీపీ కార్యాలయం ఎదుట వైసిపి పార్టీ శ్రేణుల నడుమ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను అభిమానులు, నాయకులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో హాజరైన వైసీపీ నాయకులు, అభిమానులు, యువకులు హర్షవర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా కార్మికులకు అవసరమైన వస్త్రాలు పంపిణీ చేసి, భోజన ఏర్పాట్లు చేయడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ వేడుకల్లో వైసీపీ నాయకులు దండు రవిచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ ఆజం, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి, శారదా రెడ్డి, పునీత్, కిరణ్, పూర్ణ, మహి, బాచి, అశోక్ రాయల్, టేకుపల్లి శ్రీనివాసులు, దీపు, కౌశిక్ రెడ్డి, రవి, శివ, హరి, సోము, గోవా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, హర్ష యువసేన, అభిమానులు యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రజకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

## - రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి
## - రాయలసీమ జిల్లాల జోన్ ఇంచార్జ్ రామ్మూర్తి విజ్ఞప్తి



మదనపల్లె (ప్రజా సీమ) : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడంతోపాటు రజకుల అపరిష్కృత సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ రజక సంఘాల సమాఖ్య రాయలసీమ జిల్లాల జోన్ ఇంచార్జ్ ముదిమడుగు రామ్మూర్తి డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేంద్రంలో ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్ నందు రజకుల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడానికి, రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి జాతి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

రజకులకు ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాల గురించి సమావేశంలో లేవనెత్తారు. ఇదే తరహాలో ప్రతి జిల్లాలోను రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి, స్థానిక సమస్యల ను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు జాతిని మేల్కొల్పే దిశగా ముందుకు సాగాలని కోరారు. రజకులంతా ఏకాభిప్రాయంతో ఐకమత్యంతో కలిసి ముందుకు సాగినప్పుడు మాత్రమే ప్రభుత్వం సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తుందని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా మేరకు పోటీచేసే విధంగా రాజకీయ పార్టీల మీద పట్టు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. రజకులు ఎస్సి జాబితాలో స్థానం సంపాదించినప్పుడు మాత్రమే అభివృద్ధి చెందడానికి మార్గం సులభమవుతుందని వెల్లడించారు.

# వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ తో ఉపాధి

## - ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటే లక్ష్యం
## - రూ.15.25 కోట్లతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన
## - హాజరైన కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా





మదనపల్లె (ప్రజా సీమ) : ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు లక్ష్యంగా వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మదనపల్లె నియోజకవర్గంలోని మొలకలదిన్నె గ్రామంలో రూ. 15.25 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ఎఫ్ సి) నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు విజయవాడ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందన్నారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి, కొత్త పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అమలు చేస్తోందన్నారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన రాయితీలు, సబ్సిడీలు, బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీలు, పవర్ సబ్సిడీలు వంటి అంశాలపై సమగ్ర సమాచార పత్రాలను ప్రజలకు పంపిణీ చేశామన్నారు. సమాచారాన్ని అధ్యయనం చేసుకుని ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక పరిశ్రమ స్థాపనకు పారిశ్రామికవేత్త రూ. 100 పెట్టుబడి పెడితే, ప్రభుత్వం సుమారు రూ. 45 వరకు వివిధ రకాల రాయితీలు, ప్రోత్సాహకాల రూపంలో అందించేలా పథకాలు రూపొందించిందని వివరించారు. వలసలను నివారించేందుకయ పరిశ్రమల స్థాపన ముఖ్యమన్నారు. జిల్లా సహజ వనరులు, భౌగోళిక పరిస్థితులు, మానవ వనరులను పరిగణలోకి తీసుకొని పరిశ్రమల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని, పోలవరం ప్రాజెక్టు పురోగతి వంటి అంశాలు రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న మదనపల్లి ఆటో నగర్‌ను ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించడం చారిత్రాత్మకమన్నారు. ఆటో నగర్‌లో లారీ బాడీ బిల్డింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, పెయింటింగ్, టింకరింగ్ విభాగాలకు సమగ్ర ప్రణాళికతో స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

చిన్న పారిశ్రామికవేత్తలు, కార్మికులకు అందుబాటు ధరల్లో స్థలాలు ఇవ్వడంపై జిల్లా కలెక్టర్, ఏపీఐఐసీ అధికారులతో చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. మదనపల్లిలో 50 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. పారిశ్రామిక అభివృద్ధి ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ పి.ఎన్.మహేష్, మదనపల్లి టమోటా మార్కెట్ చైర్మన్ జంగాల శివరామ్, ఏపీఐఐసీ అధికారులు, ప్రజాప్రతినిధులుపారిశ్రామికవేత్తలు, యువత మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధి కూటమితోనే సాధ్యం



బ్రహ్మంగారిమఠం (ప్రజాసీమ): ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనదని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి అన్నారు. ఆయన సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర మఠం, జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి మఠం, శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఆయా మఠాల అధికారులు దుశ్శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆలయాలలో భక్తులకు అన్ని రకాల సకల సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సమృద్ధిగా నిధులను విడుదల చేస్తున్నారన్నారు. మండల కేంద్రంలోని ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి, పర్యాటకుల సౌకర్యార్థ కోసం చేయవలసిన అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రసాదం పథకం కింద నిధులు విడుదల చేయడం అనేది చివరి దశలో ఉందన్నారు. వచ్చే రెండు నెలల్లో నిధులు విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రసాదం పథకం కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం రూపు రేఖలు మారిపోతాయన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో దేశం సుభిక్షంగా ఉండటంతోపాటు అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు వెళుతుందన్నారు ఏ రాష్ట్రంలో చూసినా కాషాయ జెండా రెపరెపలాడుతోందన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. ఆయన వెంట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి, కటారు వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# ముద్దా రాజారెడ్డి ఆకస్మిక మృతి నివాళులర్పించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వాజారెడ్డి





రైల్వే కోడూరు/ పుల్లంపేట మే 25 ( ప్రజాసీమ ): తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం అనసముద్రం, వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి చినాన్న ముద్దా రాజారెడ్డి ఆకస్మాత్తుగా మరణించారని తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు రైల్వే కోడూరు మండల వైస్ ప్రెసిడెంట్ రామిరెడ్డి ద్వాజారెడ్డి మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం ముద్దా బాబుల్ రెడ్డితో పాటువారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు కార్యక్ర మంలో, సర్పంచులు ఆర్వి రమణ ,దార్ల చంద్రశేఖర్, హరికృష్ణ రెడ్డి, గోపి, సుబ్రహ్మణ్యం రాజు, ఎంపీటీసీలు ఆంజనేయులు, లత మహేశ్వర్ రెడ్డి, బండారు మల్లికార్జున, కృష్ణ రెడ్డి, రమణ రెడ్డి, రెడ్డియ్య రెడ్డి, అనంతరాజుపేట మణి యాదవ్, అనంతరాజుపేట షఫీ, కుంచం హరి, సంటి నాగరాజు, లక్ష్మీపతి,పవన్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పసుపు పండుగ మహానాడును జయప్రదం చేయండి

## - పార్టీ శ్రేణులకు నియోజవర్గం అబ్జర్వర్ దినేష్ రెడ్డి పిలుపు




బి.కొత్తకోట (ప్రజా సీమ) : మండలం మహానాడు సన్నాహక సమావేశం సోమవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ సమావేశానికి తంబళ్లపల్లి నియోజ వర్గం అబ్జర్వర్ దినేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది నిర్వహిం చే మహానాడును ఈ ఏడాది వర్చువల్ విధానంలో నిర్వహించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారన్నారు. ప్రతి నియోజకవర్గంలోని ప్రతి మండ లంలో ఈ వేడుకను నిర్వహించాల న్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఆరు మండలాల్లో 27,28 తేదీలలో మండలాధ్యక్షుల ఆధ్వర్యంలో జరుగుతుందని, బి.కొత్తకోటలో జరిగే మహానాడుకు పెద్ద ఎత్తున తెలుగుదేశం శ్రేణులు తరలివచ్చి దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఎస్. ఎం.ఫర్వీన్ తాజ్,మండల అధ్యక్షులు నారాయణ స్వామి రెడ్డి,తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి,కుడుం శ్రీనివాసులు,మొటుకు శివ,క్లస్టర్ ఇన్చార్జ్ మరియు యూనిట్ ఇంచార్జ్ లు,గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# బీసీ కమిషనర్ ను కలిసిన స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు






సిద్ధవటం( ప్రజా సీమ) : కడప కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్ నియమించిన బిసి గణన మరియు వర్గీకరణ చైర్మన్ అండ్ డెడికేటెడ్ కమిషనర్ మరియు చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో ఏపీ స్టేట్ నూర్ భాషా / దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు మర్యాదపూర్వకంగా కలిసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఉన్న నూర్ భాషా దూదేకుల కులస్తులకు సామాజిక రాజకీయ ఆర్థిక అభివృద్ధి మరియు రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరిగిందని ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రంలో ఉన్న నూర్ భాషా / దూదేకుల కులస్తులను అధికారకంగా దూదేకుల ముస్లింలు గాను లేక నూర్ భాషా ముస్లిం గాను గుర్తించాలని కోరడం జరిగిందని దూదేకుల కులస్తులను అన్ని విధాల ఆదుకోవాలని రిజర్వేషన్ కల్పించి మాకు న్యాయం చేయగలరు కోరడమైనదని ఆయన అన్నారు. కడప జిల్లానూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గగ్గుటూరు నజీర్ జిల్లా మాజీ అధ్యక్షులు సుంకేసుల ఖాదర్ బాషా పాల్గొన్నారు

# రైటైర్డ్ ట్రెజరీ అధికారికి సీనియర్ సిటిజన్స్ సన్మానం

## - హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ




మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున రిటైర్డ్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ మోడెం రెడ్డెప్పకి మదనపల్లిలోని గంగోత్రి కళ్యాణ మండ పంలో ఘనంగా సన్మానించారు. సీనియర్ సిటి జన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మునిగోపాల కృష్ణ,వారి సతీమణి ధనలక్ష్మి,రిటైర్డ్ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,ఆంధ్ర పెన్షన్ పార్టీ నాయకులు తిమ్మయ్య,శ్రీనివాసులు, రెడ్డప్ప, శివప్రసాద్ తదితరులు ఘనంగా పూలహార ము,పుష్పగుచ్చం,శాలువాతో ఘనంగా సన్మానిం చారు. రిటైర్డ్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ అయినటు వంటి రెడ్డెప్ప సీనియర్ సీజన్లలో ఉన్నటు వంటి రిటైర్డ్ గవర్నమెంట్ పెన్షనర్స్ కు ఉత్తమ సేవలు అందించినందుకు అతనిపైన గౌరవంతో రెడ్డప్పని సీనియర్ సిటిజన్స్ ఘనంగా సన్మా నించారు. ఈ శుభ సందర్భంగా సీనియర్ సూచనలు అందరూ రెడ్డెప్ప ఆయన సతీమణి ఎల్లమ్మని ఘనంగా సన్మానిం చారు. సీనియర్ సిటిజన్లకు రిటైర్డ్ గవర్నమెంట్ పెన్షనర్లకు రెడ్డెప్ప సేవలను ప్రశంసిస్తూ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మునిగోపాల కృష్ణ ప్రసంగించారు. తిమ్మయ్య మాట్లాడుతూ రెడ్డప్ప సీనియర్ సిటిజన్లకు రిటైర్డ్ గవర్నమెంట్ పెన్షనర్లకు మంచి సలహాలు,సూచనలు ఇస్తూ ఉన్నారని ప్రసంగించారు.

# ఉపాధి హామీ కూలీల ప్రాణాలతో చెలగాటం ఆపాలి

## -మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు పూర్తి నష్టపరిహారం వెంటనే అందించాలి-సీఐటీయూ ఆధ్వర్యంలో డిఆర్ఓకు వినతిపత్రం



తిరుపతి ( ప్రజా సీమ ) తిరుపతి జిల్లా ఉపాధి హామీ పనులకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు కూలీలు మృతి చెందగా, 53 మంది తీవ్రంగా గాయపడిన విషాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికీ సరైన స్పందన చూపకపోవడం దారుణమని సీఐటీయూ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల ఏప్రిల్ 16న రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు మండలం వెలగచెరువు గ్రామంలో జరిగిన ఈ ప్రమాదంలో 54 మంది కూలీలతో వస్తున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో పెంచలయ్య, వెంకటయ్య మృతి చెందగా, మిగిలిన వారు తీవ్ర గాయాలపాల య్యారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగినా ప్రభుత్వం ఇప్పటివరకు బాధిత కుటుంబాలకు తగిన సహాయం అందించకపోవడం అన్యాయమని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, పూర్తి నష్టపరిహారం, మృతుల కుటుంబాలకు ?25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నేడు సోమవారం, తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ కూలీలు, క్షతగాత్రులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడూరు నియోజకవర్గ సీఐటీయూనాయకురాలు ఏ. శిరీషా, పి.జాన్ ప్రసాద్, మనీ, శ్రీలక్ష్మితో పాటు తిరుపతి సీఐటీయూ నాయకులు, వేణుగోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి. హేమలత మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీలు రోజువారీ జీవనోపాధి కోసం ప్రాణాలకు తెగించి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన రోజు ట్రాక్టర్‌లో అధిక సంఖ్యలో కూలీలను తరలించడం, సరైన భద్రతా చర్యలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రమాదంలో కుటుంబ పెద్దలను కోల్పోయిన కుటుంబాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వం వెంటనే మానవత్వంతో స్పందించి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మాట్లాడుతూ, ప్రమాదంలో గాయపడిన కూలీలు ఇంకా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గాయపడిన ప్రతి కూలీకి మెరుగైన వైద్యం ఉచితంగా అందించడంతో పాటు, ప్రమాదానికి గురైన వారందరికీ తక్షణ నష్టపరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీల రవాణాలో భద్రతా చర్యలు కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం బాధితులు, కూలీలు, సీఐటీయూ నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. బాధితుల సమస్యలను పూర్తిగా విన్న డిఆర్ఓ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే డీఎంహెచ్వోను పిలిపించి బాధిత ప్రాంతంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ పీడీతో పాటు సంబంధిత ఉన్నతాధికారులను పిలిపించి కూలీలకు రావాల్సిన నష్టపరిహారం, ప్రభుత్వ సహాయంపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదానికి సంబంధించిన అంశాలపై అవసరమైన పోలీసు కేసులు, పరిపాలనా అంశాలను కూడా వెంటనే పరిశీలించాలని అధికారులకు ఆదేశించిన డిఆర్ఓ, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలపై డిఆర్ఓ సానుకూలంగా స్పందించడం పట్ల కూలీలు, సీఐటీయూ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధి కూలీలు కే లక్ష్మమ్మ ఎం సుబ్బమ్మ ఆర్ హరిబాబు ఎం ధనమ్మ ఎం వెంకటయ్య ఆర్ రాజమ్మ ఆర్ సంపూర్ణడి ఈశ్వరమ్మ ఆర్ రాజమ్మ ఆర్ రామసుబ్బమ్మ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

## - విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
## - జిల్లా కలెక్టరుకి బీసీవై పార్టీ నాయకుల వినతి



మదనపల్లె (ప్రజా సీమ) : రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా అమలు చేయకుండా అధిక ఫీజులు వసూలు చేయడం,విద్యార్థుల హక్కులను నిర్లక్ష్యం చేయడం,ఉపాధ్యాయులను తగిన వేతనాలు,సౌకర్యాలు లేకుండా పనిచేయించడం వంటి సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయని,ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని భారత చైతన్య యువజన పార్టీ నాయకులు సోమవారం పీజిఆర్ఎస్ నందు జిల్లా కలెక్టరుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్టీఈ) యాక్టును ఖచ్చితంగా అమలు చేయాలని,ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం ఉచిత సీట్లు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు కేటాయించి,ఆ సీట్ల వివరాలను బహిరంగంగా ప్రకటించాలన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాల ముందు తప్పనిసరిగా నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి,వారు వసూలు చేస్తున్న ఫీజుల పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో టీచర్-స్టూడెంట్ రేషియోకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. అనుమతి లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సరైన జీతాలు,ఉద్యోగ భద్రత మరియు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై నాయకులు పాల రమేష్ యాదవ్,ఉత్తన్న,సురేష్ యాదవ్,పూల హేమకుమార్,శంకర,గంగరాజు,స్వాతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి తిరుపతితో ఏపీ నిట్ అవగాహన ఒప్పందం

## -ఒప్పంద పత్రాలు మార్చుకున్న ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు, ఐఐటి తిరుపతి డైరెక్టర్, ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ




తాడేపల్లిగూడెం.మే25, :నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) ఐఐటి తిరుపతితో సోమవారం అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ) చేసుకుంది. తిరుపతిలోని ఐఐటీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు, ఐఐటి తిరుపతి డైరెక్టర్, ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ అవగాహన ఒప్పందం పత్రాలపై సంతకాలు చేసి ఒకరికొకరు మార్చుకున్నారు. ఏపీ నిట్ డీన్ అకడమిక్, ఆచార్యులు, డాక్టర్ ఎన్.జయరామ్, ఐఐటి తిరుపతి డీన్ అకడమిక్ ఆచార్యులు, డాక్టర్ రామకృష్ణ సాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ ఏపీ నిట్ విద్యార్థుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచాలనే ఉద్దేశంతో ఈ అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామని తెలిపారు. నిట్ విద్యా సంస్థలో బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఐఐటి తిరుపతిలోని ఇంటిగ్రేటెడ్ పిహెచ్డిలో నేరుగా చేరవచ్చని తెలిపారు. అయితే బీటెక్ తృతీయ సంవత్సరానికి విద్యార్థి 8 సీజీపీఏ (గ్రేడ్ పాయింట్లు) సాధించాల్సి ఉంటుందని చెప్పారు. గేట్ ఎగ్జామ్ రాయకుండా ఎంటెక్ కోర్సులు చేయకుండానే బీటెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు నేరుగా పరిశోధన రంగంలోకి అడుగు పెట్టేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పిహెచ్డిలో చేరిన విద్యార్థులు నాలుగేళ్లలోనే తమ పరిశోధనను పూర్తిచేసి పిహెచ్డి పట్టాను పొందవచ్చని చెప్పారు. ఏపీ నిట్ ఆచార్యులు, విద్యార్థులు, ఐఐటి తిరుపతి ఆచార్యులు, విద్యార్థులు సంయుక్తంగా కలిసి పనిచేయడానికి, ప్రాజెక్టుల విషయంలో ఒకరికొకరు భాగస్వామ్యం చేసుకునేందుకు, విద్యార్థులు ఒకరి ఆలోచనలను ఒకరు పంచుకునేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

# ఆరోగ్యం



## గుడ్లు ఉడకబెట్టిన నీటిని పడేస్తున్నారా?

### ఈ ప్రయోజనాలు తెలుసుకుంటే జీవితంలో పడేయరు

మనమందరం ఉడకబెట్టిన గుడ్లను తింటూ ఉంటాము. గుడ్డును ఉడకబెట్టడానికి నీళ్లు పోసి, అందులో కొంచెం ఉప్పు వేసి ఉడకబెడతాము. గుడ్లు ఉడికిన తరువాత ఆ నీళ్లను పారేస్తుంటాము. అయితే గుడ్లను ఉడకబెట్టడానికి వినియోగించే నీటితో అనేక ఉపయోగాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వాటిలో చాలా శక్తి ఉంటుందట. గుడ్డులోని చాలా పోషకాలు బయటికి వచ్చి ఆ కలుస్తాయట. ఇంతకీ గుడ్డు ఉడికించిన నీటితో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి? వాటిని ఏ విధంగా వినియోగించుకోవచ్చు అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

మొక్కల కోసం గుడ్లను ఉడకబెట్టినప్పుడు అందులోని కొన్ని పోషకాలు పెంకు ద్వారా బయటికి వచ్చి నీటిలో కలుస్తాయి. ముఖ్యంగా ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కలిగిన పోషకాలు నీటిలో కలిసిపోతాయి. కాబట్టి ఆ నీళ్లను మొక్కలకు పోస్తే, మొక్కలకు సరైన మోతాదులో పోషకాలు అందుతాయి. మొక్కలు వేపుగా, బలంగా పెరిగేందుకు ఉపయోగపడుతుంది. అలాగే మొక్క పచ్చగా ఉండేందుకు సహాయపడతాయి.

జుట్టు అందం కోసం చాలా మందికి జుట్టు రాలే సమస్య ఇటీవల కాలంలో ఎక్కువ అవుతుంది. దానిని పరిష్కరించుకోవడానికి చాలా మంది నానారకాల టిప్స్ ఫాలో అవుతుంటారు. అయితే గుడ్లు ఉడకబెట్టిన నీటితో జుట్టును శుభ్రం చేసుకోవడం వలన.. జుట్టు కుదుళ్ళు బలపడతాయి. దీనివల్ల జుట్టు రాలడం ఆగిపోతుంది. దీంతో పాటు చుండ్రు కూడా తగ్గిపోతుంది. వెంట్రుకలు ఆరోగ్యంగా తయారవుతాయి. మిలమిలా మెరిసిపోతాయి.

గ్రీజు వదిలించుకోవడానికి సాధారణంగా ప్రతి ఒక్కరి ఇంట్లో గ్రీజ్, దుమ్ము, ధూళి పెద్ద చిరాకును తెప్పిస్తాయి. అయితే గుడ్లు ఉడకబెట్టిన నీళ్లు వాటిని పోగొట్టడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. గుడ్లు ఉడకబెట్టిన నీటిలో ఆల్కలైన్ స్వభావం ఉంటుంది. ఇవి పట్టుకున్న జిడ్డును వదిలించుకోవడానికి ఉపయోగపడతాయి. వీటిని వినియోగించి వంటగది ప్లాట్‌ఫాం, స్టవ్, డిష్ వాషర్ వంటివి క్లీన్ చేసుకోవచ్చు. ఇవి వాటికి అంటుకున్న జిడ్డు మురికి తొలగించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడతాయి. ఈసారి మీరు గుడ్లు ఉడకబెట్టినప్పుడు ఆ నీటిని పడేసే ముందు ఓసారి ఇలా ట్రై చేయండి. కచ్చితంగా మీకు ఉపయోగం ఉంటుంది.

## ఎగ్ పచ్చడి..



కోడిగుడ్డు అంటే ఇష్టపడనివాళ్లు ఎవరూ ఉండరనే చెప్పొచ్చు. చాలామంది ప్రతిరోజూ తమ ఆహారంలో కోడిగుడ్డుని చేర్చుకుంటారు. రోజూ 1 కోడిగుడ్డు తింటే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు కూడా చెప్తుంటారు. కోడిగుడ్డుతో రకరకాల వంటకాలు కూడా చేస్తుంటారు. ఆమ్లెట్?,బుర్జీ,పులుసు, ఫ్రై,పొరటు జీ వంటివి ఎన్నో చేస్తుంటారు. అయితే కోడిగుడ్డు పచ్చడి మాత్రం ఎక్కువ మంది ట్రై చేసి ఉండరు. కోడిగుడ్డు నిల్వ పచ్చడి చాలా టేస్టీగా ఉంటుంది. వేడివేడి అన్నంలో కలుపుకొని తింటే ఆహా అని తీరాల్సిందే. ఇంట్లో చాలా ఈజీగా దీనిని ప్రిపేర్ చేసుకోవచ్చు. నెల రోజులకు పైగా నిల్వ ఉండే కోడిగుడ్డు పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

ఎగ్ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు -ఆవ పిండి -మెంతి పొడి -కోడి గుడ్లు -పసుపు -గరం మసాలా -నిమ్మరసం -అల్లం వెల్లుల్లి పేస్ట్ -ధనియాల పొడి -ఉప్పు -కారం -పెప్పర్ పౌడర్ -ఆయిల్ -కరివేపాకు ఎగ్ పచ్చడి తయారీ విధానం -ముందుగా స్టవ్ ఆన్ చేసి దానిమీద కుక్కర్ పెట్టి అందులో కొంచెం నీళ్లు పోసి వేడి చేసుకోండి. -ఇప్పుడు ఓ బౌల్ తీసుకొని అందులో 7 కోడిగుడ్లు కొట్టి అందులోనే 1 స్పూన్ పెప్పర్ పౌడర్, 1 స్పూన్ ఉప్పు వేసి బాగా కలుపుకోండి. -ఇప్పుడు ఇంకో చిన్న బౌల్ తీసుకొని అందులో కొంచెం ఆయిల్ రాసి అందులో ఈ కొడిగుడ్డు మిశ్రమాన్ని పోయండి. స్టవ్ మీద ఉన్న కుక్కర్ లో ఓ స్టాండ్ పెట్టి దానిమీద ఈ బౌల్ ని అలాగే పెట్టి మూత పెట్టేసి తక్కువ మంట మీద 15 నిమిషాలు అలా ఉంచండి. -తర్వాత స్టవ్ మీద ఓ బాండీ పెట్టి అందులో 1 కప్పు ఆయిల్ పోసి నూనె వేడెక్కిన తర్వాత అందులో 2 స్పూన్ల అల్లం వెల్లుల్లి పేస్ట్,పావు స్పూన్ మెంతి పౌడర్, 2 స్పూన్ల ఆవ పొడి,1 స్పూన్ గరం మసాలా, 1 స్పూన్ ధనియాల పొడి,అర స్పూన్ పసుపు వేసి బాగా ఫ్రై చేసుకోవాలి. -కొంచెం ఫ్రై అయిన తర్వాత అందులో కొంచెం కరివేపాకు, 3 స్పూన్ల కారం, 1 స్పూన్ ఉప్పు వేసి బాగా కలుపుకోండి. బాగా ఫ్రై చేసుకున్న తర్వాత ఇదంతా ఓ బౌల్ కి తీసుకొని పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు కుక్కర్ మూత తీసి చూడండి. కోడిగుడ్డు మిశ్రమం ఆమ్లెట్ లా అయి ఉంటే దానిని బయటకు తీసి ఓ ప్లేట్ పై వేసి చిన్న చిన్న ముక్కలుగా లేదా మీకు నచ్చిన సైజ్ లో ముక్కలుగా కట్ చేసుకోండి. -తర్వాత స్టవ్ మీద ఓ బాండీ పెట్టి అందులో 3 స్పూన్ల ఆయిల్ పోసి వేడి చేసుకోండి. ఆయిల్ వేడెక్కిన తర్వాత కట్ చేసి ఉంచిన ఆమ్లెట్ ముక్కలను ఇందులో వేసి మంటను లో ఫ్లేమ్ లో పెట్టి డీప్ ఫ్రై చేసుకోండి.

## తెలుగు వంటలు

ఆమ్లెట్ ముక్కలు బంగారు గోధుమ రంగులోకి వచ్చిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి ఈ ముక్కలను ఓ బౌల్ లో వేసి దీనిమీద ముందుగా రెడీ చేసి బౌల్ లో పక్కనపెట్టి ఉంచిన గ్రేవీ మిశ్రమాన్ని వేసి కలుపుకోండి. అందులో ఫ్రై చేయగా మిగిలిన ఆయిల్ ని కూడా ఈబౌల్ లోని వేసి మొత్తంగా బాగా కలపండి. -తర్వాత అందులోనే అరకప్పు నిమ్మరసం పోసి కలిపితే కోడిగుడ్డు నిల్వ పచ్చడి రెడీ. ఈ పచ్చడి నెల రోజులకు పైనే నిల్వ ఉంటుంది.

## చిటికెలో కరకరలాడే ఆలూ ఫ్రై



పిల్లలకు ఆలూతో చేసిన ఏ వంటకమైన చాలా నచ్చుతుంది. వారు ఆ వంటకాన్ని ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. అంత ఇష్టంగా తినే ఆలూ వంటకాల్లో ఆలూ ఫ్రై కూడా ఒకటి. ఒక్కసారి పిల్లలకు ఇది చేసి పెడితే లొట్టలేసుకుని మరీ తింటారు. ఒక్క ముక్క కూడా మిగల్చరు. కానీ చాలా మంది తల్లులకు దీనిని ఎలా చేసుకోవాలో తెలియదు. దానికి ఎలాంటి పదార్థాలు వినియోగించాలో కూడా అర్థం కాదు. అందుకే ఈ స్టోరీలో మేము ఆలూ ఫ్రై ఎలా చేసుకోవాలనేది పాయింట్ టు పాయింట్ వివరించాము. ఈ స్టోరీని పూర్తిగా చదివి ఆలూ ఫ్రై చేసుకోండి. ఆలూ ఫ్రై తయారీకి కావాల్సిన పదార్థాలు బంగాళాదుంపలు - 4-5 ఎండు మిర్చి - 6 వెల్లుల్లి రెబ్బలు - 2-3 ఉల్లిపాయ - 1 కారం పొడి - 1/2 టీస్పూన్ కొత్తిమీర ఉప్పు - రుచికి తగినంత నూనె - వేయించుకోవడానికి తగినంత. ఆలూ ఫ్రై తయారీ విధానం బంగాళాదుంపలు శుభ్రంగా కడిగి, తొక్కలు తీసి చిన్న చిన్న ముక్కలుగా కోసి, నీటిలో కొద్ది సేపు నానబెట్టి, తరువాత నీరు పోసి తుడుచుకోవాలి. ఇలా చేయడం వల్ల బంగాళాదుంపలు కారకరలాడుతాయి. ఇప్పుడు ఒక కడాయి తీసుకొని అందులో ఫ్రై చేయడానికి సరిపడా నూనె పోసుకోవాలి. ఆ తరువాత అందులో బంగాళా దుంపలు వేసుకొని ఫ్రై చేసుకోవాలి. బంగాళా దుంపలు లేత బంగారు రంగులోకి మారే వరకు ఫ్రై చేసుకోవాలి. ఆ తరువాత బంగాళదుంపలను తీసుకొని ఓ గిన్నెలోకి వేసుకోవాలి. ఆ తరువాత అదే కడాయిలో కొద్దిగా నూనె వేసి అందులో వెల్లుల్లి రెబ్బలు, ఉల్లిపాయ ముక్కలను వేసి వేగించాలి. ఉల్లిపాయలు బంగారు రంగులోకి మారిన తర్వాత కారం పొడి, కొత్తిమీర, ఉప్పు వేసి బాగా కలపాలి. కావాలనుకుంటే కొంచెం మసాలా, ధనియాల పొడి కూడా వేసుకోవచ్చు. ఇది అదనపు రుచిని జోడిస్తాయి. కానీ పిల్లలు మసాలాలు ఇష్టపడరు కాబట్టి వేసుకోవడం వేసుకోకపోవడం మీ ఇష్టం. ఆ తరువాత ఆ ఫ్రైని ఒక బాక్సులో పెట్టి పిల్లకు ఇస్తే ఎంతో ఇష్టంగా తినేస్తారు.

## చిక్కుడుకాయ నిల్వ పచ్చడి..



చిక్కుడుకాయలతో చేసే కూరలు చాలా టేస్టీగా ఉంటాయన్న విషయం మనకు తెలిసిందే. అయితే చిక్కుడుకాయతో చేసే నిల్వ పచ్చడి ఎప్పుడైనా తిన్నారా? లేదు అంటే ఓ సారి ఖచ్చితంగా టేస్ట్ చేసి తీరాల్సిందే. పచ్చడి చేసుకోవడానికి వీలుగా ఉండే కూరగాయల్లో చిక్కుడుకాయలు కూడా ఒకటి. చిక్కుడుకాయలతో నిల్వ పచ్చడిని తయారు చేయడం చాలా సులభం. సరిగ్గా చేయాలే కానీ ఈ పచ్చడి ఆవకాయ కంటే చాలా రుచిగా ఉంటుంది. చిక్కుడుకాయలతో నిల్వ పచ్చడిని ఎలా తయారు చేసుకోవాలో,దీని తయారీకి కావాల్సిన పదార్థాలు ఏవో ఇప్పుడు చూద్దాం.

చిక్కుడుకాయ నిల్వ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు -మెంతులు -ఆవాలు -చిక్కుడుకాయ -జీలకర్ర -ఎండుమిర్చి -కరివేపాకు -చింతపండు -ఆయిల్ -వెల్లుల్లి -కారం -ఉప్పు -పసుపు చిక్కుడుకాయ నిల్వ పచ్చడి తయారీవిధానం -స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 3 టేబుల్ స్పూన్ల ఆవాలు, 1 టేబుల్ స్పూన్ మెంతులు వేసి లో ఫ్లేమ్ మీద మంచి వాసన వచ్చేవరకు వేయించి తర్వాత వీటిని మిక్సీ గిన్నెలో వేసి మెత్తని పొడిలా గ్రైండ్ చేసుకోండి. -తర్వాత శుభ్రంగా కడిగిన విత్తనాలు లావుగా ఉండే అరకేజీ చిక్కుడకాయలను పొడిగుడ్డతో తడి లేకుండా తుడిచి కొద్దిసేపు ఫ్యాన్ కింద ఆరబెట్టండి. -ఇప్పుడు చిక్కుడుకాయల రెండువైపులా ఉండే నారను తీసేసి వాటిని ఓ బౌల్ లోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. -తర్వాత ఒక గిన్నెలో 125 గ్రాముల చింతపండు,1 కప్పు బాగా మరిగించిన నీళ్లను పోసి నానబెట్టుకోండి.

-ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి 250 గ్రాముల నూనె పోసి అది కొంచెం వేడెక్కాక అందులో క్లీన్ చేసి పెట్టుకున్న చిక్కుడుకాయలను వేసి మీడియం ఫ్లేమ్ మీద వేయించండి. ముక్కలు 30 శాతం దాకా ఉడికితే చాలు వాటిని తీసి ఓ బౌల్ లో వేసి పక్కనపెట్టండి. -ఇప్పుడు అదే పాన్ లో రెండు టీ స్పూన్ల ఆవాలు, 1 టీస్పూన్ జీలకర్ర, అర టీస్పూన్ మెంతులు,6 ఎండుమిర్చి, కొద్దిగా కరివేపాకు వేసి తాళింపును కొంచెం ఫ్రై చేసిన తర్వాత ఇందులో 40 గ్రాముల తొక్క తీసిన వెల్లుల్లి రెబ్బలు వేసి ఒక నిమిషం తర్వాత కొంచెం ఇంగువ వేసి స్టవ్ ఆఫ్ చేసి పక్కన పెట్టి చల్లారనివ్వండి. -తాళింపు పూర్తిగా చల్లారిన తర్వాత దానిని ముందుగా ఫ్రై చేసి బౌల్ లో ఉంచిన చిక్కుడుకాయలలో వేసి కలపండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో కొంచెం ఆయిల్ పోసి నానబెట్టిన చింతపండు గుజ్జు మొత్తం తీసి ఆయిల్ లో వేయండి. మంటను మీడియం ఫ్లేమ్ మీద పెట్టుకొని ఈ చింతపండు గుజ్జు నూనెలో బాగా వేగనివ్వండి. తర్వాత స్టవ్ ఆఫ్ చేసి పాన్ ని పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు ఓ పెద్ద గిన్నె తీసుకొని అందులో చిక్కుకాయముక్కలు తాళింపు మిశ్రమాన్ని,80 గ్రాముల కారం,రుచికి సరిపడా ఉప్పు,అర టీస్పూన్ పసుపు,ముందుగా గ్రైండ్ చేసె పెట్టుకున్న ఆవాలు మెంతుల పొడి వేసి బాగా కలపండి. ఈ పచ్చడిని 2 రోజుల పాటు స్టీల్ గిన్నెలోకానీ,జాడీలోగానీ పెట్టి ఊరనిస్తే చాలు అదిరిపోయే టేస్టీ చిక్కుడకాయ పచ్చడి రెడీ.

# సినిమా న్యూస్



# 90 స్ డేస్ లోకి వెళ్లిపోయిన అందాల నటి!



90ల నాటి బాలీవుడ్ చిత్రాలలో గోవిందా- కరిష్మా కపూర్ కాంబినేషన్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉండేది. ఇద్దరి కలయికలో రిలీజ్ అయిన -కూలీ నెం. 1- (1995) అప్పట్లో ఎంతటి భారీ విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఈ సినిమాలోని -హుస్న్ హై సుహానా- అనే ఐకానిక్ డ్యాన్స్ నంబర్ ఇప్పటికీ ఎంతో మంది అభిమానులను ఊపేస్తూనే ఉంది. తాజాగా ఓ రియాలిటీ షోలో పాల్గొన్న కరిష్మా కపూర్ ఆ పాట చిత్రీకరణ సమయంలో తాను ఎదుర్కొన్న ఒత్తిడిని, ఆనాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. -ఇండియాస్ బెస్ట్ డ్యాన్సర్- రియాలిటీ షో ప్రీమియర్ ఎపిసోడ్‌కు కరిష్మా కపూర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఒక కంటెస్టెంట్ -హుస్న్ హై సుహానా" పాటకు అద్భుతమైన నృత్య ప్రదర్శన చేయడంతో కరిష్మా ఒక్కసారిగా ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్ళిపోయారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆ పాట షూటింగ్ సమయంలో తాను విపరీతమైన ఆందోళనకు, కంగారుకు లోనయ్యానని బహిరంగంగా వెల్లడించారు. ఆ సమయంలో తన వయస్సు 17 లేదా 18 ఏళ్లు మాత్రమేనని, ఆ వయస్సులో ఇండస్ట్రీలోనే టాప్ పెర్ఫార్మర్ అయిన గోవిందా వంటి స్టార్ హీరోతో కలిసి డ్యాన్స్ చేయాల్సి రావడం పెద్ద బాధ్యతగా అనిపించిందని కరిష్మా చెప్పారు. స్క్రీన్‌పై గోవిందా ఇచ్చే ఎనర్జీని అందుకోవడం, ఆయన టైమింగ్‌కు మ్యాచ్ చేయడం అనేది ఒక నూతన నటికి ఎంతో సవాలుతో కూడుకున్న విషయమని ఆమె పేర్కొన్నారు. ఆ ఎనర్జీని మ్యాచ్ చేయడమే తన భయానికి ప్రధాన కారణమని వివరించారు. గోవిందాతో కలిసి నటించడమే కాకుండా ఆ పాటతో మరో కొత్త కలయిక కూడా తోడైందని కరిష్మా తెలిపారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య మాస్టర్‌తో ఆమెకు అది మొదటి లేదా రెండవ పాట. అటు హీరో గోవిందాతో సరిసమానంగా చేయాలి. ఇటు కొత్త కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య కంపోజిషన్‌ను సరిగ్గా ప్రెజెంట్ చేయాలి. అందుకే ఆ కాంబినేషన్ తనకు ఎంతో కొత్తగా ఒత్తిడితో కూడుకున్నదిగా అనిపించిందని కరిష్మా గుర్తుచేసుకున్నారు. అయితే సెట్స్‌లో తన భయాన్ని పోగొట్టడానికి దర్శకుడు డేవిడ్ ధావన్ ఎంతో సహాయం చేశారని కరిష్మా కపూర్ కృతజ్ఞతతో స్మరించుకున్నారు. షూటింగ్ సమయంలో కరిష్మా దగ్గరకు వచ్చిన డేవిడ్ ధావన్.. ఆయన (గణేష్ ఆచార్య) ఎంతో ప్రతిభావంతుడైన కొత్త మాస్టర్- అని పరిచయం చేస్తూ ధైర్యం చెప్పారు. ఆ సమయంలో కరిష్మా ఎంత సిగ్గుపడుతూ కూర్చున్నారో, మాస్టర్ గణేష్ ఆచార్య కూడా అంతే మొహమాటపడుతూ ఉన్నారని ఆ తర్వాత చిత్రబృందం అంతా కలిసి వారిద్దరికీ ఐటమ్ సాంగ్ ప్రాముఖ్యతను, గోవిందాతో ఎలా డ్యాన్స్ చేయాలో వివరించి కంఫర్టబుల్‌గా మార్చారని తెలిపారు. ఆ విధంగా అందరి ప్రోత్సాహంతో రూపుదిద్దుకున్న ఆ పాట నేటికీ ఎవర్‌గ్రీన్ చార్ట్‌బస్టర్‌గా నిలిచిపోయింది. మూడు దశాబ్దాలు దాటినా ఈ పాటకున్న క్రేజ్ తగ్గకపోవడం విశేషం.

# అలా చూడటం అలవాటు చేస్కోండి.. మగ బుద్ధిపై క్వీన్ క్లాస్!






ఫ్రెంచ్ రివేరా వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక కాన్స్-2026 చలనచిత్రోత్సవంలో గ్లోబల్ ఐకాన్ ఐశ్వర్యా రాయ్ బచ్చన్ తన అద్భుతమైన లుక్స్‌తో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. బ్లూ కస్టమ్ స్కల్ప్చురల్ గౌన్ నుండి ఫెదర్ స్టోల్‌తో కూడిన వైట్ ప్యాంట్ సూట్ వరకు.. ఐసూ ధరించిన ప్రతి అవుట్‌ఫిట్ రెడ్ కార్పెట్‌పై ప్రత్యేకంగా నిలిచింది. మెజారిటీ నెటిజన్లు మాజీ ప్రపంచ సుందరి స్టైల్‌కు ఫిదా అవుతుంటే.. కొందరు సోషల్ మీడియా యూజర్లు మాత్రం తన వయసు, బరువును టార్గెట్ చేస్తూ -ఏజ్-షేమింగ్- కు దిగారు. వయసుపైబడిన లుక్‌లో కనిపిస్తోందంటూ కొందరు చేసిన ఈ విమర్శలు బాలీవుడ్ ఫైర్ బ్రాండ్, నటి కంగనా రనౌత్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయి.

ఐశ్వర్యను ట్రోల్ చేస్తున్న వారికి కంగనా రనౌత్ తన ఇన్‌స్టా లో గట్టి క్లాస్ తీస్కున్నారు. కాన్స్ రెడ్ కార్పెట్‌పై బ్లూ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోతున్న ఐశ్వర్య ఫోటోను షేర్ చేస్తూ కంగనా ఒక ఘాటు నోట్ రాశారు. --ఫ్యాషన్- స్టైల్ అనేవి ఎవరికి వారు వ్యక్తపరిచేవి. అది జీవితంపై ఒకరి దృక్పథాన్ని.. వారి వైఖరిని ప్రతిబింబిస్తుంది. ఏ మహిళ కూడా ఎవరికీ ఏమీ నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. ఐశ్వర్య అద్భుతంగా ఉంది! ఆమెను వేరే విధంగా చూడాలనుకునే వారు.. మొదట మీరేంటో చూపించండి. ఆమె ఇక్కడ ఎవరినో సంతోష పెట్టడానికి లేదు... ఆమె ఎప్పటికీ గ్లోరియస్. ఒకవేళ మీకు రెడ్ కార్పెట్‌పై వయసుపైబడిన మహిళలను చూడటం అలవాటు లేకపోతే.. ఇప్పటికైనా ఆ అలవాటు చేసుకోండి. థాంక్స్! అంటూ ట్రోలర్ల నోళ్లు మూయించారు. ఈ ఏడాది కాన్స్ వేదికపై ఐశ్వర్యా రాయ్ సరికొత్త ప్రయోగాలతో అలరించారు. మొదటి రోజు ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ రూపొందించిన -లుమినారా- అనే ప్రత్యేకమైన బ్లూ కౌచర్ దుస్తులలో మెరిశారు. అంతరిక్షంలో కాంతి ప్రయాణించే శైలిని ప్రతిబింబిస్తూ వింగ్స్ డిజైన్ తో రూపొందించిన ఈ ఆర్కిటెక్చరల్ డ్రెస్ కాన్స్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆ తర్వాత లోరియల్ పారిస్ నిర్వహించిన ఒక ప్రత్యేక గాలా ఈవెంట్ కోసం సోఫీ కౌచర్ డిజైన్ చేసిన రొమాంటిక్ పింక్ సిల్క్ గౌన్ తో షిఫాన్ కేప్‌లో ఐశ్వర్య ఒక యువరాణిలా వెలిగిపోయారు. ఐశ్వర్య తన మూడవ అప్పియరెన్స్‌గా క్లాసిక్ హాలీవుడ్ ఎలిగాన్స్ - మోడ్రన్ స్టైల్ కలబోసిన ఒక బోల్డ్ వైట్ ప్యాంట్ సూట్ లో కనిపించారు. నిజానికి ఈ కాన్స్ వేడుకల్లో లోరియల్ బ్రాండ్ కేవలం కొత్త అంబాసిడర్ అలియా భట్ ప్రమోషన్లకే ప్రాధాన్యత ఇస్తోందని, సీనియర్ అయిన ఐశ్వర్యను పక్కన పెట్టిందంటూ అంతకుముందు సోషల్ మీడియాలో పెద్ద రచ్చ జరిగింది.

దీనిపై స్పందించిన సదరు కాస్మెటిక్ బ్రాండ్.. అలియా ప్రారంభ వేడుకలలో భాగమవగా... ఐశ్వర్య ముగింపు వేడుకలలో అంబాసిడర్‌గా సందడి చేయబోతున్నారని స్పష్టతనిచ్చింది. గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల వయసు, శారీర ఆకృతి మార్పులపై నిరంతరం జరిగే బాడీ షేమింగ్, ఏజ్ షేమింగ్ ధోరణిని కంగనా ప్రశ్నించిన తీరు ఇండస్ట్రీలో ప్రశంసలందుకుంటోంది. ఐశ్వర్య వంటి గ్లోబల్ స్టార్స్ తమ వయసును హుందాతనాన్ని అంతర్జాతీయ వేదికలపై గర్వంగా ప్రదర్శిస్తున్నప్పుడు దానిని అభినందించాల్సింది పోయి కేవలం కించపరచడం ఎంతవరకు సమంజసమనే చర్చ మళ్లీ మొదలైంది.

# కోకాపేటలో ప్రభాస్ డ్రీమ్ హౌస్.. 300 కోట్ల బడ్జెట్‌తో భారీ మాన్షన్!



పాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ తన కలల ఇంటిని సాకారం చేసుకునే పనిలో సీరియస్‌గా నిమగ్నమయ్యారు. దాదాపు రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లోని కోకాపేట్ ఓఆర్ఆర్ జంక్షన్ సమీపంలో ఎకరం రూ.75 కోట్ల చొప్పున భారీ ధర వెచ్చించి కొన్ని ఎకరాల భూమిని ఆయన కొనుగోలు చేశారు. ఇప్పుడు అదే స్థలంలో ఒక అత్యంత విలాసవంతమైన భారీ ప్యాలెస్ లాంటి ఇంటి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు అత్యంత సమీపంలో ఇది ఉంది. ప్రభాస్ వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా అంతర్జాతీయ స్థాయి ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్ల పర్యవేక్షణలో ఈ మాన్షన్ రూపుదిద్దుకుంటోందని సమాచారం. కేవలం భూమి కొనుగోలుకే వందల కోట్లు ఖర్చు చేయగా.. ఈ ఇంటి నిర్మాణం కోసం కనీసంగా రూ.300 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించారనే గుసగుసలు ఇప్పుడు టాలీవుడ్‌లో వైరల్ అవుతున్నాయి.

# ఆ హీరోయిన్ సినిమా రిలీజైందా.. ట్రోలింగే



బాలీవుడ్లో పెద్దగా టాలెంట్ లేకపోయినా కరణ్ జోహార్ లాంటి వాళ్ల అండతో అవకాశాలు అందుకుంటూ ఉంటారంటూ నెపో కిడ్స్ కొందరి మీద విమర్శలు వస్తుంటాయి. ఈ జాబితాలో చాలా ముంది ప్రస్తావించే వాళ్లలో అనన్య పాండే పేరు ముందు వరుసలో ఉంటుంది. సీనియర్ నటుడు చుంకీ పాండే తనయురాలైన అనన్య.. 2019లో కరణ్ జోహార్ మూవీ 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్-2'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.

అనన్య సినీ రంగంలోకి వచ్చి ఏడేళ్లు కావస్తుండగా.. ఇప్పటిదాకా రెండంకెల సంఖ్యలో సినిమాలు చేసినప్పటికీ.. నటిగా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది అనన్య. అందాలు ఆరబోయడం తప్పితే ఆమెలో ఎలాంటి టాలెంటూ లేదని తన సినిమా రిలీజైనపుడల్లా నెటిజన్లు ట్రోల్ చేస్తుంటారు. తెలుగులో ఆమె విజయ్ దేవరకొండ సరసన నటించిన 'లైగర్' సినిమా ఎంత పెద్ద డిజాస్టర్ అయిందో తెలిసిందే. ఆ సినిమాలో తన పాత్ర, నటన ఎంత ఇరిటేటింగ్ ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆ సినిమా రిలీజ్ టైంలోనూ ఆమె మీద విపరీతంగా ట్రోలింగ్ జరిగింది.

తాజాగా అనన్య నుంచి 'చాంద్ మేరే దిల్' అనే సినిమా వచ్చింది. 'కిల్' సినిమాతో మంచి గుర్తింపు సంపాదించిన లక్ష్య ఇందులో హీరోగా నటించాడు. అనన్య సినిమాల్లో చాలా వరకు ప్రొడ్యూస్ చేసిన కరణ్ జోహారే ఈ చిత్రాన్ని కూడా నిర్మించాడు. ఈ సినిమాకు కొంచెం పాజిటివ్ టాకే వచ్చినా.. లక్ష్య పెర్ఫామెన్సును అందరూ మెచ్చుకున్నా.. అనన్య మీద మాత్రం విమర్శలు తప్పట్లేదు. ముఖ్యంగా ఇందులో ఆమె భరత నాట్యం చేసే ఒక సన్నివేశం మీద ఒక రేంజిలో ట్రోలింగ్ జరుగుతోంది.

ఒక రోబో క్లాసికల్ డ్యాన్స్ చేస్తే ఎలా ఉంటుందో.. అనన్య అలా చేసిందంటూ తన మీద తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma